Reg. No. 1118. విడిపత్రిక 1 అణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Wednesday, 13-10-1943 No. 162

అమృతబజారుపత్రికపై ఆంక్ష

బెంగాలుప్రభుత్వంవారి ఉత్తర్వు

కలకత్తా, అక్టోబరు 11:— బెంగాలుప్రభుత్వం హోండిపార్టుమెంటువారు భారతరక్షణనట్టం 41 నిబంధన కింద అక్టోబరు 8 వ తేది ఈ క్రిందిఉత్తరువును ప్రకటించినట్టు ఓరియంటు ప్రెస్సు వార్త తెలుపుతున్నది.

"బెంగాలులో ఆర్థికపరిస్థితినిగురించిగాని, ఆహారసరఫరా పరిస్థితినిగురించిగాని, ప్రజలబాధలు, సహాయము, ప్రజా సంరక్షణ సదుపాయాలు వగైరాను గురించిగాని 'అమృతబజారుపత్రిక'లో ప్రచురించబడే యావద్వ్యవహారాలూ, తిరిగి ఉత్తరువు చేయబడేంతవరకు, ముందుగా కలకత్తా స్పెషల్ ప్రెస్ అడ్వయిజరుగారి పరిశీలనకు పంపబడవలెను.

ముందుగా ప్రెస్ అడ్వయిజరుచేత ఆమోదింపబడిన విషయాలు, జరిగిన సంగతులను గురించిన వార్తలు, ఇంకా ప్రభుత్వంవారు ప్రచురణకుపంపే తదితరమైన వార్తలను ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వకుండా ప్రకటించటానికి ఈవుత్తరువు అడ్డుపెట్టరు.

మొదటి ఉత్తరువుకు సంబంధించిగాని, దానిపై వ్యాఖ్యానంచేస్తూగాని ఏవిధమైన ప్రకటనలూ బెంగాలురాష్ట్రంలో ముద్రించటమూ, ప్రకటించడమూ నిషేధిస్తూ అదే తేదీన ప్రభుత్వంవారు మరొక ఉత్తరువు చేశారు.

బొంబాయి పత్రికాధిపతుల తీర్మానం

బొంబై, అక్టోబరు 12:— బైయిర్‌గారి రాజీనామానుగురించి 'హితవాది' పత్రిక ప్రచురించిన వార్త ఎక్కడినుంచి అందిందో తెలియజేయవలసిందిగా భా. ర. చ. క్రింద వుత్తరువు జారీచేసినందుకు, మధ్యరాష్ట్ర ప్రభుత్వంవారి చర్యను ఖండిస్తూ బొంబై పత్రికా నిర్వాహకులు నేడొక తీర్మానం చేశారు. అఖిలభారత పత్రికారచయితల సంఘం, బొంబై రాష్ట్రీయ పత్రికా సంపాదకుల సంఘం ఈ రెండు సంస్థల సంయుక్త యాజమాన్యాన పై సభ జరిగింది. శ్రీ బి. జి. హార్నిమనుగారు సభకు అధ్యక్షత వహించారు.

తమపై జారీచేసిన వుత్తరువుకు లోబడక పత్రికలయొక్క గౌరవ ప్రతిష్ఠలను కాపాడినందుకుగాను 'హితవాది' సంపాదకులైన శ్రీ ఏ. డి. మణిగారిని అభినందిస్తూకూడా తీర్మానించారు.

పర్లాకిమిడి మహారాజుగారి అస్వస్థత

కలకత్తా, అక్టోబరు 12:— ఉత్కళ ప్రధాని పర్లాకిమిడి మహారాజుగారు ఇన్ఫ్లుయంజావల్ల కలకత్తా ప్రెసిడెన్సీ ఆస్పత్రిలో వున్నారు. క్రమంగా ఆరోగ్యం పొందుతున్నారు.

మదరాసుపై బాంబులు

ఇండియా ప్రభుత్వప్రకటన

సింహళంలో శత్రువిమానం పడగొట్టబడింది

ఢిల్లీ, అక్టోబరు 12:— నిన్నరాత్రి ఆలస్యంగా న్యూఢిల్లీకి వచ్చినవార్తలో మదరాసుపై ఒక్క జపానువిమానం (గస్తీ తిరుగుచున్నది) వచ్చి బాంబులు వేసినట్లు తెలుపబడెను.

కొద్దిగ సివిలుప్రజానష్టం కలిగెను. జనమొత్తాని కెట్టిచిక్కు లేదు. నగరంలో పనిపాటలు యథాప్రకారం సాగుచున్నవి. ఏ తరగతిప్రజయు నగరం విడిచిపోవుటకు ప్రయత్నించలేదు.

గస్తీ తిరుగుచున్న శత్రువిమానం ఒకటి నిన్నరాత్రి చీకటిపడినాక మదరాసు చేరి కొద్దిగ బాంబులు వేసినవి. మిలిటరీ నష్టం ఏమి తెలియరాలేదు. కాని కొద్దిగ సివిలు ప్రజానష్టం కలిగెను.

సింహళంపై దాడి

నిన్నరాత్రి శత్రువిమానం ఒకటి సింహళం పూర్వతీరమునకు చేరేసరికి బాంబులు వేయకముందే నాశనం చేయబడింది.

అని ప్రభుత్వప్రకటన గలదు.

బల్లారిలో ఆంధ్రమహాసభ కార్యాలయం

కార్యదర్శి ప్రకటన

బల్లారి, అక్టోబరు 11:— శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు, ఆంధ్రమహాసభ కార్యదర్శిగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

నేటినుండి ఆంధ్రమహాసభ కార్యాలయం బల్లారిలో తెరువబడింది. ఉత్తరాలన్నియు కిందు మహాసభ ఆహ్వానసంఘం, బల్లారికి వ్రాయవలెను. మహాసభసమావేశం 24 వ తేదీన ప్రారంభమగును.

రాయలసీమ ఆర్థికసభ 23 వ తేదీన ప్రారంభమగును. ఇది రాయలసీమకు వెంటనే చేయదగ్గ సహాయంగూర్చి చర్చించునుగాని, ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యలో ఎట్టి సంబంధంలేదు. రాయలసీమ అభివృద్ధి వాంఛించువారందరును, ఆంధ్రులు ఆంధ్రేతరులు గూడ వచ్చి ఆర్థికసభ జయప్రదముగ జరుగుటకు తోడ్పడవలెను. దీని విషయమై అందరు పనిచేయవచ్చును.

జిల్లాల సభాధ్యక్షులు, కార్యదర్శులు, కన్వీనర్లు తమ ప్రతినిధులు జాబితాలను వెంటనే పంపవలెను.

26 వ తేదీన హంపిశిథిలాలు చూచుటకు యాత్ర యుండును. ఈ సభలకు పెక్కండ్రు వత్తురని ఆశింపబడుచున్నది

Telegrams : Mysorebank. టెలిఫోను: 2369. పో. బా. 87.

బ్యాంక్ ఆఫ్ మైసూర్ లిమిటెడ్.

1913 లో స్థాపితము.

(మైసూరు సంస్థానములో స్థాపింపబడినది.)

మెంబర్ల లయబిలిటీ లిమిట్ కాబడినది.

మైసూరు మహారాజాగారి గవర్నమెంటుకు బ్యాంకర్లు

ప్రకటన

బ్యాంక్ ఆఫ్ మైసూర్ లిమిటెడ్ డైరెక్టర్లు, తమ మద్రాసు బ్రాంచివారు, జార్జిటౌను, 120 ఆర్మీనియన్ వీధి, (మొదటి అంతస్తు) యందు యీ నెల 8-వ తేదీ నుండి వ్యాపారము ప్రారంభించిరని తెలియజేయుటకు సంతసించుచున్నారు.

మీ తండ్రి

మిమ్ములను ప్రేమిస్తాడు. యెప్పుడైనా ఆయనకు మీ మీద కోపంవచ్చినను ఆయనకు మీయందు ప్రేమ లేదని మీరనుకోరు.

జాబ్‌కో

యంజలి కొన్ని మంచి గుణాలవలన మీరు దానిని వాడాలని అనుకుంటుండగా, ఆయన మిమ్ములను జాబ్‌కోనే వాడమని సలహా నొసంగినప్పుడు మిమ్ములను సంతృప్తినొందజేశాడు.

No. 5

భారతదేశ ఆహారస్థితి

కేంద్రప్రభుత్వం కృషి - అమెరిప్రశంస

లండన్, అక్టోబరు 13:— భారతదేశ ఆహారస్థితిగతులను గూర్చియు, ముఖ్యముగా బెంగాలు స్థితిగతులను గూర్చియు నేడు ఇండియామంత్రి ఎమెరీగారు కామన్సు సభలో ఈక్రింది ప్రకటన గావించిరి:—

ఆహారధాన్యముల కొరత విశేషముగా నేర్పడిన తరువాత భారతదేశమునకు నావలలో చాలా ధాన్యమును పంపుటకు మనము యేర్పాట్లు చేసియుంటిమి. ఈ ధాన్యము యిప్పుడు భారతదేశము చేరుచున్నది. లేదా ఈ సంవత్సరాంతమున చేరగలదు. పిల్లలకు పాల ఆహారముల సప్లయిలు హెచ్చింపబడినవి. బ్రిటను చేయగల సహాయము రవాణాకు లభించు నావలపై నాధారపడి యుండును.

కేంద్రప్రభుత్వ సహాయము

ఆహార స్థితిగతులు అధ్వాన్నము కావచ్చునని గతసంవత్సరము ఏప్రిల్ మాసములోనే ఇండియా ప్రభుత్వమువారు గ్రహించిరి. యెక్కువ ఆహారము పండించుటకు వారు ప్రచారము సాగించిరి. ఇందువల్ల గత సంవత్సరము 80 లక్షల ఎకరములు ఆహారధాన్యముల సాగుక్రిందికి తీసికొనిరాబడెను. ఈ సంవత్సరము యింకా 120 లక్షల ఎకరములు ఆహారధాన్యముల సాగుక్రిందికి వచ్చును. పంపిణీచేయుటలో కలలోపమే చాలవరకు భారతదేశమునందలి దుస్థితికి కారణము. సాధారణ సమయములలో బెంగాలుకు సంవత్సరమునకు 3 లక్షల 50 వేల టన్నుల ఆహారపదార్థములు బెజవలినుండి వచ్చుచుండును. గత 6 నెలలలో బెంగాలుప్రభుత్వమువారి మూలకముగా 3 లక్షల 75 వేల టన్నుల బియ్యము, ఇతర ఆహారధాన్యములు రైళ్లమీదను, కోస్తానావలమీదను యితర రాష్ట్రముల నుండి బెంగాలుకు పంపబడినవి. స్థితిగతులను చక్కబరుచుటకు కేంద్రప్రభుత్వము చేసిన సహాయము అత్యంతప్రశంసనీయము. ప్రజల సహాయార్థము కేంద్రప్రభుత్వంవారు బెంగాల్ ప్రభుత్వమునకు ద్రవ్యరూపమునగూడ సహాయముచేసిరి.

కొరతను తొలగించుటకు గైకొనుచున్న చర్యలు

కొరతను తొలగించుటకు ఈ క్రిందిచర్యలు గైకొనబడుచున్నవి. ప్రభుత్వమువారు స్థాపించిన 2600 ఉచిత భోజనశాలలలో ప్రజలకు అన్నము పెట్టుచున్నారు. అనేక యితర అనధికార సంస్థలుగూడ ధర్మసత్రములను ప్రారంభించి ప్రజలకు అన్నముపెట్టుచున్నవి. ఈ విధముగా రోజుకు దాదాపు 15 లక్షల మందికి అన్నము లభించుచున్నది. నవంబరు మాసాంతములోపుగా కలకత్తాలో రేషనింగు అమలు చేయబడును.

బెంగాలు మంత్రివర్గమునకు ఆటంకములు

బెంగాలులో రాజకీయ పక్షములు తగవులాడుకొను చుండుట వల్లను, మతావేశము ప్రబలుటవల్లను స్థితిగతులను చక్కజేయ బెంగాల్ మంత్రివర్గము చేయుచున్న ప్రయత్నములకు అంతరాయములు కలుగుచున్నవి. ప్రస్తుత సమయమున నేర్పడిన విషమస్థితి మూలకముగా అన్ని పార్టీల వారును, అన్ని మతములవారును యేకమయ్యెదరని ఆశించుచున్నాను.

బెంగాలు క్షామనిధికి సింహళప్రభుత్వ విరాళము

కొలంబో, అక్టోబరు 12:— బెంగాలు క్షామ నిధికి సింహళ ప్రభుత్వము తరపున రు 2,50,000 లు విరాళ మొసంగటానికి సింహళ మంత్రివర్గమువారు నిశ్చయించినట్టు 'డెయిలీ న్యూస్' పత్రికకు తెలియవచ్చింది.

ఆహారపరిస్థితినిగురించి రాజప్రతినిధి బెంగాల్ గవర్నరు సంభాషణలు

న్యూఢిల్లీ, అక్టోబరు 12:— బెంగాలు తాత్కాలిక గవర్నరు సర్ రూథర్‌ఫర్డు గారు నిన్న రాజప్రతినిధితోనూ, కార్యనిర్వాహక సభ్యులతోనూ, తదితర వుద్యోగులతోనూ బెంగాలు ఆహారసమస్యను గురించి చర్చించి, తిరిగి బెంగాలుకు వెళ్లిపోయిరి.

చాంగ్ సేనాని అధ్యక్షస్వీకారం

త్వరలో ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వ వాగ్దానం

లండన్, అక్టోబరు 11:— చాంగ్ కై షేక్, చైనా జాతీయప్రభుత్వాధ్యక్ష పదవి స్వీకారమహోత్సవం నిన్నటిదినం జరిగింది. చాంగ్ సేనాని, ఈ యుత్సవ సందర్భమున రేడియోద్వారా చైనాప్రజలకు సందేశమొసగుచు, చైనాలో త్వరలోనే చట్టబద్ధమగు ప్రజాప్రాతినిధ్య రాజ్యాంగము నెలకొల్ప

బడునని ప్రకటించారు. చైనాప్రభుత్వం, విదేశాంగ వ్యవహారాల్లో - మిత్రదేశాలతో కలసి జపాను నోడించుటకు, చైనాలో జపాను ఆక్రమిత ప్రదేశాలను తిరిగి స్వాధీన పరచుకొనుటకు ప్రయత్నించునని తెలియచేశారు.

అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యక్షులగు హెన్రీ వేలస్ గారు అమెరికాలో ప్రసంగిస్తూ జపానుదురాక్రమణవలన 5 కోట్ల చైనీయులు తమ సర్వస్వము గోల్పోయిరని నుడివిరి.

బర్మా సరిహద్దు పోరాటం

చిండ్విను నదిని దాట బ్రిటిషుసేనల యత్నం

లండను, అక్టోబరు 11:- బర్మాలో బ్రిటిష్ సైనికదళాలకు, జపాను సైనికులకు తీవ్రమగు పోరాటం జరిగినటుల టోకియో రేడియో ప్రకటించింది. కాని మిత్రసైనికాధికారులింకా ఈవార్తను ధృవపరుపలేదు.

2 వేల బ్రిటిషుసేన, మాంగ్టౌకు ఉత్తరంగా చిండ్విన్ నదిని దాటుటకు ప్రయత్నించినదనీ, జపానుసైనికులు వారి నెదిర్చి నిర్మూలంచేశారనీ టోకియోవార్త.

నిన్నటిదినం మిత్రవిమానాలు కాలిమియో ప్రాంతంలోను, నాచామ్, పకోకు మొదలగు ప్రదేశాలలోని శత్రుస్థావరాలపై దాడి సాగించి చాల నష్టం కల్గించాయి. రెండు విమానాలుమాత్రం తిరిగి రాలేదు.

ఇటాలియను నౌకాదళం

అధికభాగం మిత్రదేశాల వశములో నున్నవి

వెస్టుమినిస్టరు, అక్టో 12:— ఇటాలియను నౌకాదళములో అధికభాగము సుమారు పందకుపైగా అన్నిరకాల యుద్ధనావలు మిత్రదేశాలవశమున నున్నవని చర్చిలు ప్రధాని యీవారాళ కామన్సుసభలో చెప్పెను. 6 యుద్ధనావలు, 11 క్రూయిజర్లలో 8 క్రూయిజర్లు వాటిలో పనిచేస్తున్నవి. 150000 టన్నులకుపైగా వర్తకనావలు మిత్రరేవులలో నున్నవి. ఇతర వివరాలు తెలుపుట సబబుకాదు. అనావలను నావికులను యేరీతిగా వాడుకోవలె ననే విషయం యింకా నిర్ధారణకాలేదు. సాధ్యమైనంతవరకు మిత్రదేశాలకు ఉపయోగపడు రీతినే అవి వాడుకోబడును.

రాజప్రతినిధి, మౌంటుబాటన్ సంభాషణలు

న్యూఢిల్లీ, అక్టోబరు 12:— తూర్పు ఆసియా యుద్ధసంరంభ ప్రయత్నాలను గురించి లూయీ మౌంట్‌బాటన్ ప్రభువు నేడుకూడా సంభాషణలు సాగించారు. త్వరలోనే చైనాదేశపు సైనిక, రాజకీయ నాయకులతో సంప్రదిస్తారని తెలుస్తున్నది.

గతరాత్రి మౌంటుబాటన్ గారిని రాజప్రతినిధి ఆహ్వానించారు. వీరుభయులూ ఇదే ప్రధాన సమావేశం.

అజోర్సుదీవిలో మిత్రదేశాలకు సౌకర్యాలు

పోర్చుగలుతో ఒడంబడిక

లండను, అక్టోబరు 12:— వర్తకనౌకలకు యెక్కువ రక్షణ నొసగనీలగునట్టు అజోర్సుదీవిలో కొన్ని సౌకర్యాలను బ్రిటనుకు యిచ్చుటకు పోర్చుగలు అంగీకరించినదని చర్చిలుగారి రేవాళ కామన్సు సభలో ప్రకటించిరి.

ఇంకను చర్చిలుగారి రిట్లుచెప్పిరి:—

పోర్చుగలుకును బ్రిటనుకును 1373 సం॥ నుండి పరస్పర సహాయానికి మైత్రి ఒడంబడికయుండియు, ఐబీరియను పెనిన్సులాకు యుద్ధ వ్యాపింపరాదనే ఉద్దేశ్యంతో పోర్చుగలు ప్రభుత్వము, బ్రిటిషు ప్రభుత్వము అంగీకారంతో యుద్ధారంభంనుండి తటస్థముగా నుంటున్నది. తటస్థంగా నుండుట బ్రిటను పోర్చుగలు దేశాలమధ్యగల ఒడంబడికకు ఏమాత్రం భంగకరం కాదని ఇటీవల గత ఏప్రిలు 27 వ తేదీనసే పోర్చుగలు విదేశాంగమంత్రి డాక్టరు సాలాజార్సు గారు ప్రసంగంలో చెప్పారు.

అజోర్సుదీవిని వాడుకొనుటకు పోర్చుగలు అనుమతి తీసుకోవాలని వెనుక మే మాసంలో వాషింగ్టన్ సమావేశమున నిర్ణయింపబడినట్లు రూజ్‌వెల్టు అధ్యక్షుడు తెలిపియుండెను.

కేప్ వర్డీ దీవుల విషయమై గూడ ప్రస్తావన వచ్చినదాయని విలేఖరులు ప్రశ్నింపగా, ప్రస్తుతం రాలేదని రూజ్‌వెల్టు అధ్యక్షుడు జవాబిచ్చారు.

మధ్యధరా సముద్రమున మాల్టాదీవి కెంత ప్రాముఖ్యం కలదో అట్లాంటికులో అజోర్సుకూడా అట్టి ప్రాముఖ్యత కలదు. పోర్చుగలు యీరీతిగా మిత్రదేశాలకు కొంత సౌకర్యము జూపుటవల్ల ఆ దేశం యుద్ధంలో దిగునని అనుకోరాదు.

బర్లిను వైఖరి

ఈ ఒడంబడిక కుదురుటబర్లిను రాజకీయ వర్గాలకు ఆశ్చర్యం కలుగజేయలేదనియు బ్రిటను అమెరికాదేశాల సత్తువవల్ల పోర్చుగలు అలా అంగీకరించినదనియు, ఆ విషయమున రేపు తామొక ప్రకటన ప్రచురింపగలరనియు ఒకబర్లిను అధికారి తెలిపెను.

టోకియో వ్యాఖ్యానము

టోకియో, అక్టోబరు 12:— జపాను పోర్చుగలుకు అంత్యంతదేశమేమీ దెలుపలేదని జపాను విదేశాంగకార్యాలయం యీవాళ దెలిపినట్లు జపాను వార్తాసంఘం వెల్లడించెను. జపాను పోర్చుగలు దేశాలమధ్య పరిష్కారం కావలసియుండిన కొన్ని సమస్యలను గత గురువారంనాడు పోర్చుగలులో జపాను రాయబారి మారిటోనొరిషిమా గారు పోర్చుగలు ప్రధాని డా॥ సాలాజార్ గారు లిస్బనులో కలిసి చర్చించుకొన్నారనియు సంభాషణలు సమాధాన పూర్వకముగానే యుండినవనియు జపాను విదేశాంగకార్యాలయము తెలుపుచున్నది.

నైరుతి పసిఫికులో జపానువిమాన నష్టాలు

మెల్బోర్నె, అక్టోబరు 12:— యుద్ధారంభంనుండి నైరుతి పసిఫికు యుద్ధరంగంలో మొత్తంమీద 2513 శత్రువిమానాలు నాశనమగుటయో లేక పాడగుటయో జరిగెనని ఆస్ట్రేలియా ప్రచారశాఖ తెలిపెను. వీటిలో 1539 విమానాలు నిశ్చయముగా ధ్వంసమయ్యెను.

న్యాయవాదివృత్తినుండి తొలగింపు

మదరాసు, అక్టోబరు 12:— కర్నూలు న్యాయవాదులలో నొకరగు పుల్లారామిరెడ్డిగారిపై లీగల్ ప్రాక్టిషనరుల ఆక్షక్రింద తేబడిన ఆరోపణలు నిన్న హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి న్యా॥ లక్ష్మణరావు, కృష్ణస్వామి అయ్యర్ గార్ల ఎదుట విచారణకు వచ్చెను.

రామిరెడ్డిగారు, ఒకపార్టీ తాలూకు సామ్రాజ్యం అక్రమముగా స్వంతమున కుపయోగించెననియు, మరియొకరి నివాసము లోనికి అక్రమముగా ప్రవేశించి తుపాకితో బెదరించి సదరు ఆయుధము నుపయోగించెననియు ఆరోపింపబడెను.

న్యాయమూర్తులన్నిపక్షముల వాదనలు విని, బుద్ధిపూర్వకముగా అసత్యములాడినట్లేయు, దౌర్జన్యముగా వ్యవహరించుచుట్టేయు వ్యక్తి న్యాయవాదిగా నుండుట కర్హుడుగాడని నిర్ణయించి, రామిరెడ్డిగారి పేరును న్యాయవాదులపట్టికనుండి తొలగించుటకు ఉత్తరవు చేసిరి.

డినీపరునదివద్ద జర్మను ప్రతిఘటన

శిథిలమై కూలిపోతున్నది

మాస్కో, అక్టోబరు 12:— కీవునగరానికి ఉత్తరంగాను, దక్షిణంగాను, డినీపరు నదిమీదుగా పలుప్రదేశములలో పడమటి ఒడ్డునకు చొచ్చుకొనివచ్చిన ఈ సోవియటు సేనలు సెలకొల్పుకొన్న స్థావరాలకు బలపరచుకోడానికి రమ్యములు రాత్రిబహళ్లు అపారంగా కొత్తసేనలను ఆయుధసామగ్రిని పంపుతున్నారు. రమ్యనుస్థావరాలను నిర్మూలించి వెనుకకు తొట్టడానికి, జర్మను లింకా కొత్తబలాలను దెచ్చి తీవ్రమైన తిరుగుదాడులు సాగిస్తున్నారు. కాని రమ్యను లాదాడుల నన్నిటిని పూర్తిగ తిరుగగొట్టివేస్తున్నారు. అంతేగాక, కొన్ని ప్రదేశాలలో, జర్మను పంక్తుల నింకను చీల్చుకొని లోనికి చొచ్చుకొని పోగల్గుతున్నారు.

మధ్యరంగంలో సోవియటు సేనలు 'గోమెల్' పట్నమును పూర్తిగా ఆక్రమించుకోడానికి తుది పోరాటానికి సేనలను ఆయత్తంచేసి అగ్రభాగాలకు చేర్చుతున్నారని నేడుదయం సోవియటు వార్తాసంఘం వెల్లడించింది. గోమెల్ నగరపరిసరాలలో జర్మనులు భీకరంగా ప్రతిఘటిస్తున్నారు. కాని రమ్యనులు విజయోత్సాహంతో శత్రులనేమాత్రం లక్ష్యపెట్టక గోమెల్ పట్నంలోనికి సంరంభిస్తున్నారు.

డినీపరు ప్రాంతంలో రంగం పొడుగునను, జర్మనుపంక్తులు శిథిలమై కూలిపోతున్నట్లు కనిపిస్తున్నదని ప్రావదాపత్రిక వ్రాసింది.

ఇటలీయుద్ధం :

పంచమదళ పురోగమనం

ఆల్జియర్సు, అక్టో 12:— ఇటలీలో పాంటెల్ డిపెంటియో అను పట్టణమును మిత్రసేనలు ఆక్రమించెనని మిత్రసైనికాధికారులు గతరాత్రి ప్రకటించిరి.

పాంటెల్ డిపెంటియో, చాలరోడ్లకు కూడలిస్థానము. ఇది మిత్రవశమగుటవలన, వల్టుర్నో నదిప్రాంతమున జర్మను సేనలు నిర్మించుకొనియున్న రక్షణసైనిక ప్రాకారమునకు, తూర్పు పార్శ్వముగా అపాయమేర్పడినది. వోల్టుర్నో నది ఉత్తర తీరమున, సంగ్రామమునకు కేంద్రీకరింపబడియున్న 80 వేల జర్మను సేనయొక్క స్థితి చాల ప్రమాదకరమైనది. బ్రిటిషు అష్టమ దళం పాగిటెలోగ్రోడ్డుమీదనున్న వెంటియాటురో పట్నమును సమీపించినవి. నిన్నటికివి వెంటియాటురోకు 35 మైళ్ల దూరమున నున్నవి.

పంచమ, అష్టమదళముల ఉభయరంగములయందునుగూడ వల్టుర్నో నదిమీదుగా గత 24 గంటలలోను తీవ్రమగు శతఘ్ని పోరాటమే జరుగుచున్నదని నేటి మిత్ర అధికార ప్రకటన దెలుపుచున్నది. మిత్రసేనలచటచట నదిని దాటి ఉత్తర తీరమునకు చొచ్చుకొనిపోయి శత్రు బలాబలముల కనిపెట్టుచున్నవి. శత్రు ప్రతిఘటన ఇదివరకటికంటె తీవ్రమైనది. కాని వల్టార్నో నదిలో ప్రవాహము హెచ్చి పొంగి పరిసర ప్రదేశములు జలమగుటచే గస్తీ దళముల పోరాటమునకు అననుకూలముగ నున్నది.

మదరాసు వరదలు

శ్రీవెరంబుదూరు, నేమం చెరువుల గండ్లు

మదరాసు, అక్టోబరు 13:— మదరాసునకు అనతిదూరమునందున్న శ్రీవెరంబుదూరు చెరువు, నేమం చెరువుగట్లకు గండ్లు పడిన పనియు, నేమంచెరువుకి పడిన మూడుగండ్లలో అపుడే రెండుపూడ్చి యింకొకటి కప్పుటకు ప్రయత్నము లు జరుగుచున్నవనియు రూఢిగ తెలియుచున్నది. ఇరవల వానలకు నేమం చెరువునుండి వచ్చిన ప్రవాహం త్రోవలో నున్న చిన్న చెరువులన్నిటినింపి చంబరంబాకం చెరువులో పడినది. అది అదివరకే నిండి పొంగి ప్రవహించుటచే, మదరాసులో అదివరకెన్నడు లేనంత వరదవచ్చి ప్రజలకు చాల కష్టము కలిగించెను. ఆట్లే శ్రీవెరంబుదూరు చెరువు ప్రవాహంకూడ, చేరుప్రాంతమంతయు నీటమునుచెను. ఈ వరదలే అడయారు కూవమునదుల వరదతో కలిసిపోయినవట.

ప్రస్తుతం అంతట వరదతగ్గినది. నగరవీధులలో వరదపూర్తిగా తీసివేసినది. బకింహాం కాలవలలో నీరు మామూలు పట్టమునకు వచ్చెను. కూవమునది మాత్రం పూర్తిగా ప్రవహించుచున్నది. కూవమువరద సముద్రంలోపడి రెండుమైళ్లు అటు యిటు సముద్రం నీరును ఎర్రగచేసి వైచెను.

చంబరంబాకం చెఱువు దిగువ గ్రామాలకు ఎంతనష్టం కలిగిందో, ఎటువంటి సహాయకార్యములు చేయవలెనో విచారించుటకు జిల్లాకలక్టరులు ప్రత్యేక రిపెన్యూ శిబ్బందిని నియమించిరి. వివరములు త్వరలో ప్రకటింపబడగలవు.

మదరాసులో పెక్కు ప్రాంతాలలో యిండ్లలోనికి నీరువచ్చి రెండురోజులు చాల యిక్కట్టు కలిగించెను. జనులు పెక్కండ్రు ఇండ్లువిడచి ఎత్తయిన స్థలములకుపోయి తలదాచుకొనిరి. మొత్తం 20 నుండి 30 వరకు వరదలవలన జనసమ్మర్దం కలిగినట్లు అధికారులు చెప్పుచున్నారు.

ఇక వరదల భయంలేదని ప్రభుత్వ ప్రకటన

మదరాసు, అక్టోబరు 12:— మదరాసు ప్రభుత్వంవారు నిన్న సాయంకాలం యిట్లు ప్రకటించిరి:—

పెద్దచెరువులు కొన్ని గట్లుతెగినందున యింకను నగరంలో పెద్దవరద రాగలదని అనేకవదంతులు భయము ప్రబలినట్లు ప్రభుత్వంవారికి తెలిసెను. చెరువుగట్టేమి తెగలేదు. యికముందు వరదలువచ్చే అవకాశమేమీ లేదు. వరదనీరు క్రమేణ తగ్గిపోతున్నది. దిరదినానికి పరిస్థితులు బాగుపడగలవు.

ఉద్యోగుల మార్పులు

ఎ. డబ్ల్యు. డిక్సను ఐ. సి. ఎస్. గారు, ప్రస్తుతం కొచినుదివాను నవంబరు 16 వ తేదీనుండి రెండునెలలు సెలవొసంగబడిరి. టి. క. నటరాజను, లీగలుశాఖ అసిస్టెంటు కార్యదర్శి అక్టోబరునుండి 2 నెలలు సెలవొసంగబడిరి వారి స్థానానే ఎం. అనంతనారాయణగారు సూపర్నెంటుగాను పనిచేయుదురు.

సి. కృష్ణమూర్తి, కడప తాశీల్దారు చంగల్పటు కలక్షనుటాప్సు ఆఫీసరుగ నియమింపబడిరి.



టెక్స్టయిలు కంట్రోలు బోర్డు చర్య

వర్తకులకు నష్టము

నూలు వర్తకులసంఘ అధ్యక్షుని ప్రకటన

మధురై, అక్టోబరు 11:—

మద్రాసురాష్ట్రపు నూలు వర్తకుల సంఘాధ్యక్షుడును, రాష్ట్రీయ నూలు సలహా ఉపసంఘసభ్యుడును నగు ఎస్. కె. సుందరరామయ్యరుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

టెక్స్టైయిల్ కంట్రోలు బోర్డువారు సరిగా పనిచేయని మిల్లుల క్షేమమును సైతము కనిపెట్టియుండిరి. గాని బట్టను పంపిణీ చేయు వారి క్షేమము నెంతమాత్రము పరిగణింపకపోయిరి. ఇటీవల శ్రీకృష్ణరాజ థాకర్సేగారు గావించిన ప్రకటన నూలుమార్కెటులో చాలా భీతికలిగించినది. బట్ట, నూలుగరిష్ట ధరలు 1943 సం॥ము డిసెంబరు 1 తేదీనుండి 100కి 30 వంతులు తగ్గింపబడుననియు, ఈ విషయము నవంబరు మధ్య భాగములో తెలుపబడుననియు ప్రకటించుటవల్ల వర్తకము ఆగిపోయినది. ధరలు నూటికి 20 వంతులు తగ్గినవి. ధరలు యింకా 100-కి 10 నుండి 15 వంతులు తగ్గవచ్చును. ఇందువల్ల వర్తకులకును, చేమగ్గం పరిశ్రమకును చాలా నష్టము కలుగుచున్నది. క్రొత్త గరిష్ఠధరలను ప్రభుత్వమువారు వెంటనే ప్రకటింపవలెను. పెండింగుగా నున్న కాంట్రాక్టు ధరలను మిల్లులవారు క్రొత్త గరిష్ఠ ధరలకు సమముగా చేయునట్లు చూడవలెను. ఇట్టి చర్యలను గైకొనినచో బట్ట, నూలుమార్కెట్ల పరిస్థితులు చాలా అధ్వాన్నమగును.

చేనేత చౌకగుడ్డ

విడుదల కాకుండుటకు కారణాలు

రాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘ కార్యవర్గ తీర్మానాలు

నిడుబ్రోలు, అక్టోబరు 6:—

చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికులసంఘ కార్యవర్గ సమావేశము నిన్నటిదినం రాజమహేంద్రవరములో సంఘాధ్యక్షులైన శ్రీ దామర్ల రమాకాంతరావుగారి అధ్యక్షతను జరిగినది.

చేనేత చౌకగుడ్డ

ప్రజాసామాన్యమునకు చౌకగా బట్టను అందజేయుటకై యీరాష్ట్రములో చేనేత చౌకగుడ్డ ప్రణాళిక ప్రవేశపెట్టబడింది. ఈ ప్రణాళికను రాష్ట్రీయ చేనేతసహకార సంఘంవారు అమలుపరుస్తున్నారు. ఈ విషయాన్ని కార్యవర్గంవారు చాలా దీర్ఘంగా చర్చించినపిమ్మట, రాష్ట్రీయ చేనేత సహకారసంఘ ఉపాధ్యక్షులును, యీ సంఘ సహాయ కార్యదర్శియు అయిన శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారు ప్రవేశపెట్టిన యీ దిగువ తీర్మానములు ఆమోదింపబడినవి.

తీర్మానం

రాష్ట్రీయ చేనేత సహకారసంఘమువారు ఆచరణలోపెట్టిన చౌకగుడ్డ తక్కువ రేట్లనబడే ప్యానల్ రేట్లతో తయారుచేస్తూవున్నామని చెప్పుతూ వున్నప్పటికి, యీ గుడ్డ ధరలు మిల్లు స్టాండర్డుగుడ్డలధరలకంటె అధికంగా వున్నాయి. సరియైన నాణ్యత లేదు. మంచి నమూనాలు తయారుకాబడుటలేదు. ఈ కారణాలవలన చేనేత చౌకగుడ్డ విడుదల కావడంలేదు. చౌకబట్ట ప్రణాళికను యింకనూ సాగించాలనే వుద్దేశం రాష్ట్రీయ సహకార సంఘంవారు కలిగియున్నట్టు కనిపించడంలేదు.

చౌకగుడ్డ ప్రణాళికను ప్రారంభించేటప్పుడు పారిశ్రామికులకు నిర్ణీతమైన మజూరీలను ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ఉత్పత్తిపై 6 1/4% కమీషనున్నూ, పారిశ్రామికులకు బోనసున్నూ యిచ్చుటకు వాగ్దానాలు చేయబడినవి. చౌకగుడ్డ విడుదల కావడంలేదనే కారణముతో మొదట నిర్ణయించబడిన 21 రకాలలో 14 రకాలు నిలుపుదల చేయబడినవి. పారిశ్రామికులకు వాగ్దానం చేయబడిన బోనసు యివ్వబడడం లేదు. ప్రాథమిక సంఘాలకు ఉత్పత్తి కమీషన్ 6 1/4% నుండి 3 1/8% వరకు తగ్గించబడింది. కంట్రాక్టులో నిర్ణయించబడిన మజూరీలు సహకార సంఘాల ఒప్పందలేకుండగనే కరువు మజూరీల ప్రమాణానికి క్రుంగదీయబడినవి.

చౌకబట్ట తయారుచేయుటకు ప్రత్యేకింపబడిన 25,000 మగ్గాలకు ఆయారకాలు నేయుటకు కొత్తఆచ్చులను కట్టించుటకు షుమారు రు 1,50,000/- అవ్యయమైంది. పారిశ్రామికులకు మజూరీలను ఆయాకేంద్రాలలో యివ్వబడుతూవున్న మజూరీలకంటె విపరీతంగా దిగకోయబడటంవలన పలువురు చేనేతపారిశ్రామికులు పని పోవుటయే కాకుండా, వారు కష్టించి సంపాదించుకొన్న సొమ్మును యీ కఱవుకాలంలో పన్నెలు వగైరాలు కట్టించుకోవడంవలన నష్టపడినారు. చేనేత చౌకగుడ్డ ప్రణాళిక భగ్నం కావడానికి ముఖ్యకారణాలైన మిక్కిలి హెచ్చుగానున్న ప్యానల్ నూలు ధరల యొక్కయు, గుడ్డనాణ్యత సమానాల యొక్కయు సవరణలకై ప్రయత్నాలు జరుపక ప్రాథమికసంఘాలను, పారిశ్రామికులను కష్టనష్టాలకు గురిచేస్తున్న రాష్ట్రీయ చేనేత సహకార సంఘంవారి కార్యవిధానమాత్రం విపరీతంగా వుంది.

రాష్ట్రీయ సహకారసంఘంవారు సరియైన పద్ధతులమీద యీ యుద్ధకాలంలో నడిచేలాగు, చౌకగుడ్డప్రణాళికను మార్చాలని, యిందుకుగాను యిప్పటి నూలు ప్యానల్ధరలు అధికంగా వున్నవి గనుక సరళముగా వాటిని తగ్గించుటయు, సరియైన నాణ్యం, ఆయాప్రాంతాలలో విడుదలయగుచున్న సమానాలతో కూడిన వస్త్రాలను తయారుచేయించి, చేనేతపారిశ్రామికులకు పనిని కల్పించుటయేగాక, బీదప్రజలకు చౌకబట్టను అందజేయాల్సిందిగా యీ సంఘంవారు ప్రభుత్వంవారిని కోరుతున్నారు.

టెక్స్టైలు కంట్రోలుబోర్డు

కేంద్రప్రభుత్వం మద్రాసురాష్ట్ర చేనేత పారిశ్రామికులకు టెక్స్టైలు కంట్రోలు బోర్డులో ప్రాతినిధ్యాన్ని యిచ్చుటలో చూపించిన నిర్లక్ష్యమునకు మిక్కిలి విచారిస్తూ, యీ సంఘప్రతిపాదనలను చేనేత ఉపసంఘంలోనైనా కోఆప్టు చేసుకోవలసినదిగా కోరారు.

మద్దులేరు 'కానువే' వంతెన

నంద్యాల పురపాలకసంఘం తీర్మానం

నంద్యాల, అక్టోబరు 4:—

నంద్యాల పురపాలకసంఘము ఛేర్మెను శ్రీయుత మెలిశెట్టి కొండయ్యశెట్టిగారి అధ్యక్షతను గురువారంరోజున సమావేశమై యీ పురము నానుకొనియుండు మద్దులేరుపైని ఒక "కానువే" నిర్మించుచో యీపుర జనులకేగాక, చుట్టుపట్ల జిల్లాబోర్డు ఆవరణము ండు ండు వలువురు గ్రామీయులకును మిక్కిలి వుపయోగకరముగా యుండుననియు, యీ ఆర్థికదుస్థితి రోజులలో పలువురు బీదలకు జీవనోపాధి చేకూరుననియు, ఆ "కానువే" వంతెన నిర్మించుటకు తీర్మానించి అందులకగు వ్యయమును జిల్లాబోర్డువారును, మునిసిపాలిటీవారును సమముగా భరించుటకును, ఆవిషయమున కర్నూలు జిల్లా బోర్డు అధ్యక్షులవారిని కోరుటకును తీర్మానించిరి.

యీచట మునిసిపల్ మహమ్మడన్ హైస్కూలునందు ప్రారంభించిన నాలుగవఫారమునకు రికగ్నిషన్ యివ్వవలసినదిగా మదరాసు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ యిన్స్ట్రక్షన్ వారిని కోరుచు తీర్మానం గావించిరి.

మద్రాసు ఎన్‌టర్ టెయిన్ మెంటుపన్ను పర్యవేక్షణను కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటునుండి మునిసిపాలిటీలకు మార్చవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానింపబడెను.

పోలీసుబస్సుకు ప్రమాదము

చిత్తూరు, అక్టోబరు 10:—

చిత్తూరునుంచి సుమారు 20 మంది పోలీసు కాన్‌స్టేబుల్సు బస్సువాసులో పయనమై పోవుచుండగా బంగారిపాళెము వద్ద బస్సువానుకు ప్రమాదము సంభవించినది. అందుచేత వానలో నుండిన పోలీసు సిబ్బందిలో కందరకును దెబ్బలు తగిలినవి. దెబ్బలు తినినవారెల్లరు గౌర్నెంటు ఆస్పత్రిలో చికిత్సకై యుంచబడియున్నారు.

పాము వైద్యుని మృతి - వింతదృశ్యము

తిరుపతి, అక్టోబరు 11:—

తిరువళ్లూరికి సమీపమునన్నున్న ఈక్కాడు అనుగ్రామములో 6-వ తేదీ ఒక వింత విషయం యొకటి జరిగిందని వార్త వచ్చినది. ఆగ్రామములో పాముబిషమును మంత్రముచే పోగొట్టు వైద్యుడు శ్రీయం. వేలు మొదలియార్ చనిపోయెను. అప్పుడు ఒక పెద్దపాము వచ్చి అతనిని చుట్టివెళ్లినదట. ఇతడు పాములను ప్రేమించి అతనికి కావలసినప్పుడు పాములను రప్పించేవాడట. ఇతడు బీదలకు అనేకవిధములుగా సహాయపడేవాడట.

ఆం. రా. హిందీ మహాసభ

నంద్యాలలో డిసెంబరులో జరుపుటకు ఏర్పాటులు

నంద్యాల, అక్టోబరు 9:—

కర్నూలుజిల్లా హిందీప్రేమిమండలి వారు అధ్యక్షులగు శ్రీయుత రేవనూరు రామారావుగారి అధ్యక్షతను యిచట సమావేశమై, ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభను డిసెంబరు మాసమున యిచట జరుపుటకు తీర్మానించిరి. ఆవసరమగు ఏర్పాట్లుగావించుటకు శ్రీయుత రాజా పెద్దముబ్రాయుడుగారిని అధ్యక్షులుగను, శ్రీయుత రేవనూరు రామారావు, డా॥ బి. సుఖవనం, ఏ. శ్రీనివాసాచారిగార్లు కార్యదర్శులుగను ఒక ఆహ్వానసంఘము ఎన్నుకొనబడెను.

రాజమహేంద్రవరంలో శరత్ సాహిత్యగోష్ఠి

రాజమహేంద్రవరం, అక్టోబరు 11:—

శ్రీ తల్లావఝుల శివశంకర శాస్త్రిల్లుగారి అధ్యక్షతను స్వభానుసంవత్సరమహాసమితి వారు (ది 7-10-43) శ్రీ గౌతమీ గ్రంథాలయములో జరిగెను. శ్రీ 'కౌముది' (లిఖిత) పత్రిక దసరా సంచికను వెలువరుస్తూ శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు శ్రీ సమితి చేయుచున్న కళాసేవను పరిచయపరచిరి. శ్రీ బాలగంగాధరతిలక్, శ్రీ సంపత్, శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావు, శ్రీ కృష్ణశాస్త్రిగార్లు సాహిత్యగోష్ఠి జరపిరి. శ్రీ మల్లాది కృష్ణశర్మగారు ఏకాంకనాటికలను గూర్చి ఉపన్యసించిరి. శ్రీ శివశంకరశాస్త్రిగారు నవ్యసాహిత్యాన్ని గూర్చి ఉపన్యసించిరి.

"సారస్వతాభ్యుదయోత్సవము"

తిరుపతి, అక్టోబరు 11:—

సంస్కృత కళాశాల విద్యార్థులు జరుపు "సారస్వతాభ్యుదయోత్సవము" మొన్నటితో ముగిసెను. 8 వ తేదీ నాడు శ్రీ చేటూరుప్రభాకరశాస్త్రిగారుతిక్కన సోమయాజిగూర్చి యుపన్యసించిరి. శ్రీ పి. వి. రామానుజస్వామిగారు అధ్యక్షత వహించిరి. మొన్నటిదినము రాళ్లపల్లె అనంతకృష్ణశర్మగారు ఉపన్యసించిరి.

తిరుపతిలో కలరా

తిరుపతి, అక్టోబరు 11:—

తిరుపతిలో రెండు దినములు కలరా వ్యాపించి యున్నట్లు అధికారులు తెల్పుచున్నారు. ఇంకివరకు 7 గురు చనిపోయినట్లుగా తెలియుచున్నది.

తిరుపతి బ్రహ్మోత్సవమునకు వచ్చిన యాత్రికులే 7 గురని తెలియుచున్నది.

క్షామనిధి ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, అక్టోబరు 9:—

నేడు అందిన మొత్తములు

రా॥ బి॥ ఆలపాటి కుటుంబరావుగారు బెజవాడ(లోగడ ఇచ్చిన రూ 116/-కాక)	రు. 200-0-0
శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారు	రు. 200-0-0
కాతవరంబోర్డు ఎలిమెంటరీ బాలుర పాఠశాల విద్యార్థులు చిట్టా వీరరాఘవరావుగారి ద్వారా	రు. 2-5-0
లోగడ వసూలైన మొత్తం	రు. 17,045-7-3
వెరశి	రు. 17,447-12-3

తిరుపతి పురపాలకసంఘ అధ్యక్షుల వివాదము

ప్రభుత్వమువారి నిర్ణయము

తిరుపతి, అక్టోబరు 11:—

తిరుపతి పురపాలకసంఘమువారుకొన్ని నెలలకు ముందు తిరుపతి పురపాలకసంఘాధ్యక్షులు శ్రీయం. శ్రీనివాసాచారిగారు జెయిలులో యున్నందున చట్టప్రకారం కావలసినంత సమావేశమునకు రానందున అతడు తమ సభ్యత్వము కోల్పోయిరని తీర్మానంచేసిరి. దీనిపై పురపాలక కమీషనరు గవర్నమెంటువారికి తెలుపగా గవర్నమెంటువారు ఇట్లు తెలిపిరి.

ఇప్పుడు డిటన్యూగాయున్న శ్రీ. యం శ్రీనివాసాచారిగారు, జిల్లామునిసిపాలిటి చట్టం సెక్షన్ 50 (1) (1) అతడు తమ అధ్యక్షుపదవినిన్ని, పురపాలకసభ్యత్వమునన్ను పోగొట్టుకొన్నట్లుగా ఒప్పుకొనలేదు. కాన అతడు జిల్లాజడ్జి ఆ విషయములో తీర్పు చెప్పునంతవరకు పురపాలకసంఘ అధ్యక్షులుగానున్ను, సభ్యులుగాను యుందురు. జిల్లాజడ్జికి జిల్లా మునిసిపల్ చట్టం 51 (1) సెక్షను ప్రకారం ఆజ్ఞపెట్టుకొనవలయు.

ఆం. రా. హిందీ మహాసభ

నంద్యాలలో డిసెంబరులో జరుపుటకు ఏర్పాటులు

నంద్యాల, అక్టోబరు 9:—

కర్నూలుజిల్లా హిందీప్రేమిమండలి వారు అధ్యక్షులగు శ్రీయుత రేవనూరు రామారావుగారి అధ్యక్షతను యిచట సమావేశమై, ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభను డిసెంబరు మాసమున యిచట జరుపుటకు తీర్మానించిరి. ఆవసరమగు ఏర్పాట్లుగావించుటకు శ్రీయుత రాజా పెద్దముబ్రాయుడుగారిని అధ్యక్షులుగను, శ్రీయుత రేవనూరు రామారావు, డా॥ బి. సుఖవనం, ఏ. శ్రీనివాసాచారిగార్లు కార్యదర్శులుగను ఒక ఆహ్వానసంఘము ఎన్నుకొనబడెను.

రాజమహేంద్రవరంలో శరత్ సాహిత్యగోష్ఠి

రాజమహేంద్రవరం, అక్టోబరు 11:—

శ్రీ తల్లావఝుల శివశంకర శాస్త్రిల్లుగారి అధ్యక్షతను స్వభానుసంవత్సరమహాసమితి వారు (ది 7-10-43) శ్రీ గౌతమీ గ్రంథాలయములో జరిగెను. శ్రీ 'కౌముది' (లిఖిత) పత్రిక దసరా సంచికను వెలువరుస్తూ శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు శ్రీ సమితి చేయుచున్న కళాసేవను పరిచయపరచిరి. శ్రీ బాలగంగాధరతిలక్, శ్రీ సంపత్, శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావు, శ్రీ కృష్ణశాస్త్రిగార్లు సాహిత్యగోష్ఠి జరపిరి. శ్రీ మల్లాది కృష్ణశర్మగారు ఏకాంకనాటికలను గూర్చి ఉపన్యసించిరి. శ్రీ శివశంకరశాస్త్రిగారు నవ్యసాహిత్యాన్ని గూర్చి ఉపన్యసించిరి.

"సారస్వతాభ్యుదయోత్సవము"

తిరుపతి, అక్టోబరు 11:—

సంస్కృత కళాశాల విద్యార్థులు జరుపు "సారస్వతాభ్యుదయోత్సవము" మొన్నటితో ముగిసెను. 8 వ తేదీ నాడు శ్రీ చేటూరుప్రభాకరశాస్త్రిగారుతిక్కన సోమయాజిగూర్చి యుపన్యసించిరి. శ్రీ పి. వి. రామానుజస్వామిగారు అధ్యక్షత వహించిరి. మొన్నటిదినము రాళ్లపల్లె అనంతకృష్ణశర్మగారు ఉపన్యసించిరి.

తిరుపతిలో కలరా

తిరుపతి, అక్టోబరు 11:—

తిరుపతిలో రెండు దినములు కలరా వ్యాపించి యున్నట్లు అధికారులు తెల్పుచున్నారు. ఇంకివరకు 7 గురు చనిపోయినట్లుగా తెలియుచున్నది.

తిరుపతి బ్రహ్మోత్సవమునకు వచ్చిన యాత్రికులే 7 గురని తెలియుచున్నది.

ఏలూరు

అక్టోబరు 7:-ఈపురమందలి సంస్కృత పాఠశాలయందు జరుపబడుచున్న శరన్నవరాత్రమహోత్సవసందర్భమున మొన్న ఆదివారమునాడు శ్రీ బి. వి. శింగరాచార్యులవారిచే అష్టావధాన ప్రదర్శనమొసంగబడెను. తత్సందర్భమునకే నిన్న సాయంకాలము కవితాగోష్ఠికూడ జరుపబడెను.

గుంటూరు

అక్టోబరు 11.—గాంధిజయంతి సందర్భములో జాతీయ విద్యార్థులు, యువకులు, "ఖద్దరు" యింటి యింటికి వచ్చి అమ్మినారు. ఖాదివస్త్రాలయములో "ఖాది" బాగుగా ప్రజలు కొన్నారు.

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

ప్రకటన

ప్రస్తుత కాలపరిస్థితుల ననుసరించి బంగారము, వండి, పాదరసము, మొదలగు సరుకుల ధరలు విపరీతముగ పెరుగుటవలన

1943 సం॥ రం అక్టోబరు 1-వ తేదీనుండి

కొన్ని ఔషధములకు ధరలు హెచ్చుచేయ బడినవి. ఈ సంగతి మ్యాకాతాదారులు గమనింప కోరుచున్నాము.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,

చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

వసంత కుసుమాకరము

మధుమేహము, రక్తవికారములు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

పేప్రిన్

చిన్నడాక్టరు - స్వదేశీవస్తువు

దీనిని రుద్దిన యెడల గజ్జి, గాయములు, పుండ్లు, నారిపుండ్లు, కరపాణి, చెప్పుకాట్లు, మొటిమలు (PIMPLES), బొబ్బలు, కత్తిగాయములు, తామర మొదలైనవి మాయమగును. ఇది రక్తస్రావమును నిలిపి నొప్పిని పోగొట్టును. ఇంతేకాక ఇంద్రజాలమువలె తేలువిషమును పోగొట్టును.

½ ఔన్సు రు. 0-14-0. ¼ ఔన్సు రు 0-8-0.

అన్ని అంగళ్లలోను దొరకును.

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

చిక్పేట్-బెంగుళూరు సిటి.

నియో-వరోల్

శరీరాన్ని, నరాలను బలపరచును. ఆకలి హెచ్చుంచి తూరం వృద్ధిపరచును. శరీరంలో విటమిన్లు, ఖనిజాలలోటును పూర్తిచేయు టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందించి, రోగికి మామిడికంగా, పెంటనే, కూర్చుండ కలుగజేసి, వైద్యాన్ని చేకూర్చును. (1)

RAYMANN LABORATORIES, Post Box No. 12210, Calcutta.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివర్ బ్రదర్స్ కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

టాటావారు ఇప్పుడు మూలరసాయనికములను తయారుచేయుచున్నారు

వివిధపరిశ్రమలకు.

బట్టలు | గ్లాను | సబ్బు | కాగితము

లోహశోధన | ఔషధములు | నీటిశుభ్రత

ఈరోజున రసాయన శాస్త్రము మానవజాతికి వేయి విధాల ఎలాతోడ్పడుతున్నదో వివరించి చెప్పటం దుస్సాధ్యం. మనంధరించే వస్త్రముల దగ్గిర్నించి మనం పెంచి భుజించే ఆహారపదార్థములవరకు, మనం నివసించే గృహములు, మనవనాలకు అందాన్నిచ్చే పూలమొక్కలు, వీటినీ ఇంకా అనేకమైనవాటి అభివృద్ధికి రసాయనశాస్త్రము సహాయపడుచున్నది.

పై పటములో రసాయనికముల ప్రయోజనమున్న కొన్ని ముఖ్య పరిశ్రమలు పేర్కొనబడినవి. ఇప్పటి వరకు ఈమూలరసాయనికముల సరఫరాలకు మన దేశము విదేశములమీదనే ఆధారపడినది. మన దేశంలో మూలపరిశ్రమల నారంభించాలన్న వుద్దేశాన్ని అనుసరించి టాటావారు ఇప్పుడు మూల రసాయనికములు తయారుచేయటానికి నవీనపద్ధతుల ప్రకారము విశాలమైన రసాయనిక కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.

దేశీయ పరిశ్రమలు, వ్యవసాయము తమకు అవసరమైన ముఖ్యరసాయనికముల కొరకు ఇక ఇతర దేశములమీదఆధారపడియుండనవసరము లేదు. టాటావారి వుద్యమముముఖ్య రసాయనికముల దిగుమతులను తగ్గించి దేశీయ పరిశ్రమలకు, ఇతర అవసరములకు విరివిగాసరఫరా నిశ్చయముగా చేయగలదు.

టాటా కెమికల్స్ బాగా తర్ఫీదు పొందిన నిపుణులను నిర్వహిస్తున్నది. వారిపని ఈరసాయనికములను పరిశ్రమాభివృద్ధికి తోడ్పడు పద్ధతులను అభ్యసించుటయే.

అర్థర్థము, వివరములకు ఈ చిరునామాకు వ్రాయుము: టాటా కెమికల్స్ లిమిటెడ్., బాంబేహౌస్, బ్రూస్ స్ట్రీట్, బొంబాయి.

టాటా కెమికల్స్

దేశీయ పరిశ్రమలకు తోడ్పడుచున్నవి

సెల్లింగు యేజంట్లు :—సోడాయాష్, కాస్టిక్ సోడా, సోడా బైకార్బొనేట్, లిక్విడ్ క్లోరైన్, జింక్ క్లోరైడ్, బ్లీచింగు పౌడరుకు : టాటా అయిలు మిల్సు కంపెనీ, లిమిటెడ్, (సేల్సు డిపార్టుమెంటు) బాంబేహౌస్, బ్రూస్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

సెల్లింగు యేజంట్లు :—మెగ్నీషియం క్లోరైడ్, ఎప్సం సాల్టుకు: పయనీర్ మెగ్నీషియా వర్క్సు లిమిటెడ్, చార్టర్డు బ్యాంకు బిల్డింగు, ఎస్ ప్లనేడ్ రోడ్డు, ఫోర్టు, బొంబాయి.

టాటా కెమికల్స్ లిమిటెడ్‌వారి ప్రకటన.

No. T. C 3. A.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహాత్మ్యచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుతో పంపుటకు రు1/12/- పంపిన ఫలితం నెలలవారీ రు 2.

పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ.

FRUTICO EYE DROPS CURES EYE TROUBLES

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెరుపును తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

"కండ్లనొప్పిగా వున్నప్పుడు 'ఫ్రూటికో ఐడ్రాప్సు' ఉత్తమమైన చికిత్స"

డాక్టర్ పి. ఎన్. ఐ. తిరువేంద్రము.

సీసా రు. 2-7-0 పోస్టేజి ఉచితం.

పో. బా. 543, బొంబాయి.

సౌత్ యిండియా యేజంట్లు :

బ్రైట్‌సన్ అండ్ కో., పో. బా. 1212, మద్రాసు.



"నేను చనిపోతానని ఎవరన్నారమ్మా"

కోపగించుకోకు, చిడ్డా. ఎవరో, జమ్మిగారి 'లివర్ క్యూరో' సంగతి తెలియనివారు అన్నారులే.

జమ్మిగారి లివర్ క్యూర్

శిశువుల లివర్, స్ప్లీన్ వ్యాధులకు ఆశ్చర్యమగునివారిణి.

అన్నిచోట్ల అమ్మబడును.

జమిళ వెంకటరమణయ్య అండు సన్స్

మైలాపూరు, మద్రాసు. సబ్ ఆఫీసు:-కుంభకోణం. (యస్. ఐ. రైల్వే.)

బ్రాంచీలు:- బొంబాయి, కలకత్తా, లక్నో, తిరుచినాపల్లి, బెంగుళూరు, విజయనగరం.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetry St, Madras.